క్లుప్తంగా

సురక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

జరుగుమల్లి: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సురక్ష శిబిరాలు అందిస్తున్న మెరుగైన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మల్లికార్జున కోరారు. మండలంలోని ఎడ్లూరపాడులో మంగళవారం ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 309 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కె. జలజాక్షి, డాక్టర్ వరుణ్ తేజ్, యస్‌వీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం



పిన్నికవారిపాలెంలో అగ్నికి ఆహుతైన పొగాకు బ్యారన్

మర్రిపూడి: పొగాకు క్యూరింగ్ జరుగుతుండగా ప్రమాదవశాత్తు బ్యారన్ దగ్ధమైన సంఘటన మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పిన్నికవారిపాలెం గ్రామంలో మంగళవారం జరిగింది. పిన్నికవారిపాలెం గ్రామానికి చెందిన మల్లెల నాగయ్య పొగాకు బ్యారన్‌లో 1200 కర్ర క్యూరింగ్ జరుగుతోంది. అల్లుడు కర్ర ప్రమాదవశాత్తు మొద్దుగొట్టంపై పడి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. కొండపి అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఈ ప్రమాదంలో 1200 కర్ర, గొట్టాలు, అల్లుడు కర్ర పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.4 లక్షలు నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద ముమ్మర తనిఖీలు



తిరగలదిన్నె చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ రామానాయక్

పామూరు: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా స్థానిక నెల్లూరు రోడ్డులోని తిరగలదిన్నె, కందుకూరు రోడ్డులోని బొట్లగూడూరు వద్ద రెండు చెక్‌పోస్ట్‌లను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మంగళవారం తిరగలదిన్నె చెక్‌పోస్ట్ వద్ద సీఐ ఎం రామానాయక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఎవరైనా అనుమతులకు మించి నగదు, ఓటర్లను మభ్యపెట్టేందుకు వినియోగించే వస్తువులు, మద్యం కాని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనుమానిత వ్యక్తులు, వాహనాలు సంచరిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ రామానాయక్ పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

టంగుటూరు: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అగ్నిమాపక కేంద్రం అధికారి రమణారెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు ప్రభుత్వ, శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. విద్యుత్ వైర్లు వద్ద మంటలు వచ్చినప్పుడు నీళ్లు చల్లడం వంటివి చెయరాదన్నారు.

పొగాకు గరిష్ట ధర రూ. 251

కొండపి(మర్రిపూడి): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో పొగాకు గరిష్ట ధర రూ. 251 పలికింది. వ్యాపారులు చతుకుపాడు, కె.అగ్రహారం, మూగచింతల, గుర్రపడియ, నెన్నూరుపాడు గ్రామాలకు చెందిన రైతులు 1058 బేళ్లు తీసుకొని రాగా 830 బేళ్లు కొనుగోలు చేయగా 228 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 251, కనిష్ట ధర రూ. 220, సరాసరి ధర రూ. 228.47 పలికింది. వేలంలో 19 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వాహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.

ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చర్యలు



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ, ఎస్సై

పీసీపల్లి: ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ సుబ్బారావు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలన్నీ రాత్రి 10 గంటల కల్లా సభలు, సమావేశాలు, ప్రచారాలు ముగించాలన్నారు. సమావేశాలకు, లౌడ్‌స్పీకర్లకు తప్పనిసరిగా ఎన్నికల అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో మద్యం పంపిణీ ఎక్కువగా జరుగుతుందని, అటువంటి వాటిని అరికట్టాలన్నారు. కార్యాలయ పరిపాలణాధికారి రమణారెడ్డి, విస్తరణాధికారి మల్లీశ్వరి, మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి వార్డులో మెజార్టీ రావాలి

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్



మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మెజార్టీ వచ్చేలా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ సీపీ పట్టణ స్థాయి పార్టీ శ్రేణుల సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో, బూత్ స్థాయిలో పార్టీకి మెజార్టీ వచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజాప్రతినిధులు, పట్టణ కమిటీ నాయకులు సమష్టిగా పనిచేయాలన్నారు. పార్టీ శ్రేణులు వార్డులోని ప్రతి ఓటరును కలిసి ఓట్లను అభ్యర్థించాలన్నారు. సంక్షేమ లబ్ధిదారులను ఇంటికి వెళ్లి కలిసి.. పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని వివరించాలన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసే విధంగా చైతన్యవంతులను చేయాలన్నారు. వార్డుల్లో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, పట్టణ కమిటీ సమన్వయంగా ముందడగు వేసి పకడ్బందీగా ప్రణాళికతో ప్రతి బూత్‌లో మెజార్టీ విధంగా పనిచేయాలని కోరారు. పార్టీ పట్టణ సమన్వ కమిటీని ఏర్పాటు చేసి ప్రణాళికాబద్ధమైన కార్యచరణకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు ఆర్ మాణిక్యరావు, సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూర్‌రెడ్డి, పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్కే జిలానీ, డాక్టర్ రసూల్, చింతం శ్రీను, ఎస్కే ఖాజా, అబ్రహం లింకన్, ఎస్కే షరీఫ్, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, దేవరాజ్, శ్రీరాం సతీష్, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, ఖాశింసా, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దాసరి మురళీ, నక్కా రామకృష్ణా, దేవకి రంగయ్య, పి అరుణోధర్, పులి శ్రీనివాసులరెడ్డి, పార్టీ వివిధ విభాగాల డైరెక్టర్లు బొట్టు శ్రీను, చెరుకూరి చిన కాశయ్య, కంటు గురవయ్య, తొగురు పిచ్చయ్య, గొంట్లా మల్లికార్జున రావు, దేవకి సుబ్రహ్మణ్యం, లక్షర్సు, నాగూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు

కొండపిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి

కొండపి (మర్రిపూడి): కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలంటే రానున్న రోజులు కీలకం అని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని గోగినేనివారిపాలెం, కట్టుబడిపాలెం, చిన్నవెంకన్నపాలెం గ్రామాల్లో మాట మంత్రి ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. మంత్రికి కొండపి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు 27 రోజులు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి కొండపి నియోజకవర్గంలో టీడీపీ జెండాను గద్దెదించి విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులకు ప్రజలకు తెలిపారు. కొండపి గడ్డ మీద వైఎస్సార్ సీపీ జెండా ఎగరువేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బాగుండాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోడం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపడం సాధ్యం అవుతుందన్నారు. కొండపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మాజీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, చింతల వెంకటేశ్వర్లు, కట్టుబడిపాలెం నాయకుడు గోవింద్, చిన్నవెంకన్నపాలెం నాయకుడు రంగయ్య, కొండపి సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్ర, బొక్కిసం సుబ్బారావు, వైస్ ఎంపీపీ కోటరాజు, మండవ కొండయ్య, చింతల సుబ్బారావు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు



రేణిమడుగు ఎస్సీకాలనీలో పార్టీలో చేర్చుకుంటున్న దద్దాల



గుడిపాటిపల్లె ఎస్సీకాలనీలో పార్టీలో చేరిన నేతలు

పామూరు: మండలంలోని అన్ని పంచాయతీల్లో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. మండలంలోని కొత్తరేణిమడుగు ఎస్సీకాలనీలో సోమవారం రాత్రి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన గద్దే మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కాలనీలోని 24 కుటుంబాలకు చెందిన టీడీపీ వారు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కంచర్ల బాబు, కంచిపాటి బాబు, కన్నెపల్లి పేరయ్య, రొడ్డా ప్రసాద్‌తో పాటు మొత్తం 24 కుటుంబాల వారికి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం ప్రవేశపెట్టిన ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ సీనియర్ నాయకులు సిద్ధమూర్తి నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నీలం వెంకట రమణమ్మ, వెంకట రమణయ్య, యక్కలూరి రమణారెడ్డి, కొలపల్లి శేఖర్, డి.బాబూరావు, కొల్లా రమణయ్య, నక్కా మాల్యాద్రి, పిచ్చాల తిరుపతిరెడ్డి, పోలుబోయిన నరసింహారావు, నీలం వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, ఇరగల తిరుపతిరెడ్డి, చింతగుంట రోసిరెడ్డి, వెన్నం వెంకటరెడ్డి, హజరత్, పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలోని గుడిపాటిపల్లి ఎస్సీకాలనీకి చెందిన కటికాల వెంకటరత్నం ఆధ్వర్యంలో 12 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పార్టీ అభ్యర్థి దద్దాల నారాయణ, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గోన చిన్న(రమేష్), గోన విజయ్, నాగన్న, పరిశపోగు ఏసేబు, ఫిలోమాను, వేమవరపు బంగారు బాబు, మాసిపోగు కిరణ్, విజయ్, ఇశ్రాయేలు, బేతం ఏసేబు, తత్తూరిబాబు తదితరులు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై వైఎస్సార్ సీపీలో చేరామన్నారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామనతిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ నాయకులు కటికాల వెంకటరత్నం, గుడిపాటిపల్లి సర్పంచ్ రిబ్కా, ఎంపీటీసీ పాపబత్తిన నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు నాగూర్‌యాదవ్, జేపీసీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం, వెలిగండ్ల సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, పందువా సర్పంచ్ మల్లెల మహేష్ ఇతర నాయకులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ రథాలు ప్రారంభించిన మంత్రి సురేష్



సింగరాయకొండలో ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎన్నికల ప్రచార ఆటోలను ప్రారంభించారు. సింగరాయకొండలోని కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను, తాను ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మూడు నెలల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరంగా తెలిపేందుకు మండలానికి ఒకటి చొప్పున ఆరు ప్రచార రథాలను సిద్ధం చేశామన్నారు. ప్రజలను చైతన్య పరచటమే వాటి కర్తవ్యమని వివరించారు.

సీఎం జగనన్నతోనే పేదలకు న్యాయం



నారాయిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



పందువలో మాట్లాడుతున్న దద్దాల నారాయణ



ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం

వెలిగండ్ల: జగనన్నతోనే పేదవానికి న్యాయం జరుగుతుందని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని పందువ, గుడిపాటిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో పేదలకు సాయం అందించడంలో చరిత్రలో ఇది మొదటి సారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాలనారాయణ, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఓట్లు అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ గుంటక తిరుపతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, నాయకులు నూగూర్ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు తాతపుడి సురేష్, ఎం.మహేష్, కటికల రిప్కా, ఎలిక వెంకటేశ్వర్లు, ఎలిక రమణయ్య, టి.నాని, జి. రవీంద్ర పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని రంగంపేట, వెంకట్రాయినిపల్లి, నారాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నాయకులు, కార్యకర్తలను కలిసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ టి.తిరుపతరెడ్డి, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, బీసీ నాయకులు బంకా నరిసింహులు, వెంకటకాశయ్య, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే పేదలకు ఆర్థిక భరోసా లభించిందని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని చీర్లదిన్నె ఎస్సీ కాలనీ, నల్లారెడ్డిపల్లి, బల్లిపల్లి ఎస్సీ కాలనీల్లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని తెలిపారు. నాయకులు పోలక సిద్ధారెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, బాలమాలకొండారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, పేతూరు, సర్పంచ్‌లు మూలే గోవిందారెడ్డి, నారాయణరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, కొప్పర్తి నారాయణరెడ్డి, రామచంద్రపు హైజాక్, అట్లా భాస్కర్‌రెడ్డి, చెన్నయ్య, నారాయణ, గురుస్వామి, ద్వారశీల పెద్ద వెంకటరెడ్డి, ఆదాం, మహేష్, పాముల వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు

సింగరాయకొండ(మర్రిపూడి): కొండపి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో సీతారాముల జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడిచి రామరాజ్య స్థాపనకు కృషి చేసే జగనన్నకు అండగా నిలవాలని మంత్రి సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కనిగిరి రూరల్: నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

పార్టీ కార్యాలయానికి టీవీ అందజేత



టీవీ అందజేస్తున్న దాత రమణయ్య

పామూరు: వైఎస్సార్ సీపీ కార్యాలయానికి పార్టీ పార్టీ నాయకుడు గంటా రామణయ్య రూ.60 వేల విలువైన టీవీని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

వలంటీర్ పోస్టులకు రాజీనామా



టంగుటూరు రాజీనామా చేసిన వలంటీర్లు



రాజీనామా పత్రాలను చూపుతున్న గ్రామ వలంటీర్లు



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందచేస్తున్న వలంటీర్లు

మర్రిపూడి: మండలంలోని గార్లపేట పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న 5 మంది గ్రామ వలంటీర్లు తమ ఉద్యోగానికి మంగళవారం రిజైన్ చేశారు. రాజీనామా పత్రాలను స్థానిక పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. జగనన్న కోసం తాము సైతం సిద్ధమంటూ గ్రామానికి చెందిన జి. బాల సుబ్రహ్మణ్యం, ఎం. ప్రత్యూష, మేరీ కుమారి, ఆర్ శిరీషా, ఎం సుభాషిణి తమ ఉద్యోగానికి రిజైన్ చేసి ఎన్నికల ప్రచారంలో ఆసక్తిగా పాల్గొన్నారు.

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సేవ చేసేందుకు టంగుటూరు, 1,2 సచివాలయాల, అనంతవరం సచివాలయ వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఈ పత్రాలను ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంకు అందిచారు. వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం వలంటీర్లను పక్కన పెట్టటంతో, రానున్న ఎన్నికల్లో జగనన్న పేదలందరికీ అందిస్తున్న పథకాలను వివరించేందుకు రాజీనామా చేసినట్లు వివరించారు. సచివాలయం 1లో గంటినపల్లి వెన్నెల, తశారి ఉదయ, కసుకుర్తి ఆశోకు, మద్దిరాల వంశీకృష్ణ, దేవరపల్లి వినీల, సచివాలయం 2లో గుమ్మడి దేశయ్య, దేవరపల్లి అజయబాబు, అనంతవరం సచివాలయం వలంటీర్లు యు. స్వాతి, వై. సుకన్య, కె. యశ్వతి, పి. కావ్య, జి. భారతి, జి. రాము, కె. శ్రీనివాసరెడ్డి, కె. నాగేంద్ర, కె. శివ, ఆర్. రాధిక, బి. పార్వతి, డి. చందు, బి. జ్వాలపతి, బి. సుశీల, ఎం. ఈశ్వరమ్మ రాజీనామా చేసి.. జగనన్న స్టార్ క్యాంపైనర్లుగా పని చేస్తామన్నారు.

20 మంది వలంటీర్లు రాజీనామా

కనిగిరి రూరల్: కనిగిరి మున్సిపాలిటీ, మండలంలోని పలు సచివాలయాలకు చెందిన వలంటీర్లు మంగళవారం రాజీనామాలు చేశారు. మండలంలోని తాళ్లూరు సచివాలయం నుంచి 11 మంది, వంగపాడు నుంచి ఏడుగురు, గోసులవీడుకు చెందిన ఒకరు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ మహేష్ బాబుకు అందచేశారు. అలాగే పట్టణంలోని 1వ వార్డు సచివాలయానికి చెందిన వలంటీర్ తవ్వా రాజేంద్ర రాజీనామా పత్రాన్ని మున్సిపల్ అధికారులకు అందచేశారు.

మార్కెట్‌కు అనుగుణంగా వేలానికి తీసుకురావాలి



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: రైతులంతా మార్కెట్‌కు అనుగుణంగా గ్రేడింగ్ చేసి పొగాకు బేళ్లను వేలానికి తీసుకురావాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు కొరారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో కారుమంచి క్లస్టర్ గ్రామాలకు చెందిన రైతులు 818 బేళ్ళను వేలానికి తీసుకురాగా వాటిలో 769 కొనుగోలు జరగగా, 49 పొగాకు బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 241 కాగా, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 229. 18 ధర పలికింది. 32 మంది పాల్గొన్నారని అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కోడ్ నిబంధనలు ఉల్లంఘన



నర్సాపురంలో ఏర్పాటు చేసిన బల్లలకు పసుపు రంగు ఉన్న దృశ్యం

మర్రిపూడి: మండలంలోని గార్లపేట పంచాయతీ నర్సాపురం గ్రామంలో ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ రంగు వేసిన 5 బల్లలు ఏర్పాటు చేశారు. మండల అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. బస్టాండ్ సెంటర్లో 3, గ్రామశివారుల్లో రెండు బల్లాలు ఏర్పాటు చేశారు. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

28 మద్యం బాటిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎస్సై కృష్ణబాజి బాబు

కొండపి (మర్రిపూడి): మండలంలోని అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని మంగళవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణబాజి బాబు తెలిపారు. నేతివారిపాలెంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బంది తో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో మద్యం అమ్ముతున్న షేక్ రఫీ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద 28 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

బషీర్‌బీ మృతికి నివాళి



నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, ఇతర నాయకులు

కనిగిరి రూరల్: పట్టణంలోని ఇందిరా కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పొలిచర్ల రహీం తల్లి పొలిచర్ల బషీరబీ(64) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. బషీర్‌బీ భౌతిక కాయాన్ని మంగళవారం పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కౌన్సిలర్లు, ఇతర నేతలు ఉన్నారు.

59 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

గుడ్లూరు: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం మండలంలోని జాతీయరహదారి పై తెట్టు వద్ద ఉన్న చెక్‌పోస్టు వద్ద మండలంలోని అధికారులు మంగళవారం పట్టుకున్నారు. వివరాల ప్రకారం గుడ్లూరు జంక్షన్ వద్ద అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కందుకూరు నుంచి కావలికి బియ్యం లోడుతో వెళుతున్న మినీ ట్రక్కు ఆటోను ఆపి తనిఖీలు చేశారు. వే బిల్లులు లేకపోవడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి చెంచమ్మ బియ్యం పరిశీలించి రేషన్ బియ్యంగా గుర్తించారు. డీటీ ప్రసాద్, ఆర్ఐ శ్రీనివాసరావు ఆటోను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బియ్యంను యంయల్ పాయింట్‌కు తరలించి ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.